క్లుప్తంగా

నేటి నుంచి ఆధార్ డ్రైవ్

అనంతగిరి(అరకులోయటౌన్): మండలంలోని టోకూరు, అనంతగిరి సచివాలయాల్లో గురువారం నుంచి ప్రత్యేక ఆధార్ క్యాంప్‌లు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆధార్ క్యాంప్‌లలో ప్రత్యేకంగా చిన్న పిల్లలకు కొత్త ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ చేయనున్నట్టు చెప్పారు. అంతే కాకుండా ఈ క్యాంప్‌లో బయోమెట్రిక్ అప్‌డేట్, కొత్తగా నమోదు, డాక్యుమెంట్ అప్‌డేట్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ ఆధార్ నమోదు కేంద్రాల వద్ద మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల ప్రజలందరూ పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కుమార్ కోరారు.

ఇంటర్ యూనివర్సిటీ ఖోఖో పోటీలకు కోచ్‌గా శివరాం



చింతపల్లి: చింతపల్లి ప్రభుత్వ కళాశాలలో పీడీగా పనిచేస్తున్న కిముడు శివరాం తమిళనాడు రాష్ట్రంలో ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకూ జరగనున్న సౌత్‌జోన్ ఇంటర్ యూనివర్సిటీ పురుషుల ఖోఖో పోటీలకు కోచ్‌గా ఎంపికైనట్టు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయభారతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.అంతర్రాష్ట్ర పోటీలకు ఆంధ్రాయూనివర్సిటీ జట్టు ఈ పోటీల్లో పాల్గొంటుందన్నారు. ఈ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ తమ కళాశాలకు చెందిన పీడీ ఎంపిక కావడం పట్ల ప్రిన్సిపాల్, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేసి, ఆయనకు అభినందనలు తెలిపారు.

నిత్యావసర సరకుల పంపిణీ



నిత్యావసర సరకులను పంపిణీ చేస్తున్న దాతలు సూరిబాబు, కృష్ణ

కొయ్యూరు: మండలంలోని రాజేంద్రపాలెం గిరిజన భవన్‌లో ఇప్కో ఆధ్వర్యంలో బుధవారం మహిళలకు నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు, మునుపటి పార్టీ మండల మాజీ అధ్యక్షుడు సుమర్ల సూరిబాబు, నర్సి కృష్ణ చేతుల మీదుగా అందజేశారు. ఇప్కో పీడీ శ్రీనివాస్, నర్సీపట్నం డీపీఎం వెంకటేష్, మండల ఎగ్జిక్యూటివ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి



ఎంపీడీవో రామకృష్ణ

గంగవరం: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28న జాబ్ మేళా నిర్వహించనున్నట్టు ఎంపీడీవో పి.జి.రామకృష్ణ తెలిపారు. ఈ జాబ్‌మేళా శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 3 గంటల వరకూ జరుగుతుందని, నిరుద్యోగ యువతీ, యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో అపోలో ఫార్మసీ, ఎన్.ఎస్.ఇన్‌స్ట్రుమెంట్స్, మోహన్ స్పీ ఇంటెక్ కంపెనీలు పాల్గొంటున్నట్టు తెలిపారు. 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయసు గల నిరుద్యోగ యువత హాజరుకావచ్చన్నారు. అభ్యర్థులు ఆధార్, పాన్ కార్డులు, విద్యార్హత ధ్రువపత్రాలతో హాజరుకావాలని సూచించారు.

కాఫీ రైతులకు పరిహారం చెల్లించాలి



కాఫీ రైతులతో మాట్లాడుతున్న వైస్ ఎంపీపీ రామన్న

అరకులోయటౌన్: మండలంలోని కాఫీ పంట నష్టపోయిన రైతులకు ఎకరానికి ఒక లక్ష రూపాయల చొప్పున పరిహారం అందించాలని వైస్ ఎంపీపీ కిల్లో రామన్న డిమాండ్ చేశారు. మండలంలోని మారుమూల బస్కీ పంచాయతీలోని కాఫీ రైతులను ఆయన బుధవారం కలిశారు. నష్టపోయిన కాఫీ పంటలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. అకాల వర్షాల కారణంగా కాఫీ తోటలు నష్టపోయిన కాఫీ రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలన్నారు. గిరి రైతులు పండించే కాఫీకి మద్దతు ధర లభించక పోవడంతో రైతులు పెట్టిన పెట్టుబడి కూడా రావడం లేదన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కాఫీకి జీసీసీ మద్దతు ధర చెల్లించి కాఫీ రైతులను ఆదుకోవాలన్నారు.



అరకులోయ బెరాకా మందిరంలో ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు



డుంబ్రిగుడలోని ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు



బెంజిపూర్ చర్చిలో క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఫీల్డ్ డైరెక్టర్ సంజీవ్‌కుమార్



డుంబ్రిగుడలోని షారోను చర్చిలో వాక్యోపదేశం చేస్తున్న పాస్టర్



చింతపల్లిలోని ఏసుక్రీస్తు ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు

క్రీస్తు జీవనం శాంతి సందేశం

- వైభవంగా క్రిస్మస్ వేడుకలు
- కళకళలాడిన చర్చిలు
- ప్రత్యేక ప్రార్థనలు
- చిన్నారుల సందడి
- వాడవాడలా సేవా కార్యక్రమాలు

అరకులోయటౌన్: జిల్లాలోని క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలో భాగంగా చర్చిల్లో మంగళవారం రాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. తెల్లవారు జామున వీధుల్లో కొవ్వొత్తులు పట్టుకుని సువార్త చాటారు. చర్చిలను విద్యుత్ దీపాలు, స్టార్‌లతో అందంగా అలంకరించారు. క్రిస్మస్ వేడుకలను పురస్కరించుకొని బుధవారం ఉదయం నుంచి చర్చిలు సందడిగా దర్శనమిచ్చాయి. కొత్త దుస్తులు ధరించి క్రైస్తవులు చర్చిలకు తరలివచ్చారు. పాస్టర్లు, సంఘకాపరులు దైవ సందేశాన్ని అందించారు. ఈ సందర్భంగా పలువురు పాస్టర్లు, సంఘ కాపరులు మాట్లాడుతూ క్రీస్తు జీవనం మానవాళికి శాంతి సందేశమన్నారు. ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమని బోధించారు. ప్రేమ, కరుణ, శాంతి, రక్షణకు ప్రతిరూపం ఏసుక్రీస్తు, లోక రక్షకుని జననం, మానవాళికి పర్వదినమన్నారు. క్రిస్మస్ కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. క్రీస్తు గీతాలు ఆలపించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పేదలకు దుస్తులు, నిత్యావసర సరకులను పంపిణీ చేశారు. మధ్యాహ్నం విందు భోజనం ఏర్పాటుచేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అరకులోయ మండలంలోని బెరాక మందిరంలో పాస్టర్ స్టీఫెన్, బోసుబెడ, అరకులోయ, సుంకరమెట్ట, కొత్తభల్లుగుడ, గన్నెల, లోతేరు, బెంజిపూర్‌లోని బాప్టిస్టు చర్చిలో ఫీల్డ్ డైరెక్టర్ వెయిన్ జోసెఫ్, పాస్టర్లు భాస్కర్‌రావు, సద్రక్, తదితరులు దైవసందేశాన్ని అందించారు. బెంజిపూర్‌లోని లూథరన్ మిషన్ డైరెక్టర్ సంజీవ్ కుమార్ నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

డుంబ్రిగుడ: మండలంలోని జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్లు శెట్టి అప్పారావు, మనషె, భాస్కరరావు తదితరులు దైవ సందేశం అందించారు.

హుకుంపేట: మండలంలోని క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. గూడ గ్రామంలో వైస్ ఎంపీపీ ఒంటుబు ప్రియాంక, వైఎస్సార్‌సీపీ నాయకుడు ఒంటుబు శామ్యూల్ ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు, దుస్తులు పంపిణీ చేశారు.

ముంచంగిపుట్టు: మండలంలోని జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్లు మోహన్‌రావు, సురేష్, రత్నమణి, బర్నబస్, ప్రసాద్‌రావులు క్రీస్తు సందేశాన్ని వినిపించారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని జరిగిన క్రిస్మస్ వేడుకలో పాస్టర్ ప్రేమ్‌కుమార్‌ను సంఘ పెద్దలు ఘనంగా సత్కరించారు.అబ్రహం, మల్లేశ్వరరావు, కృష్ణ, ఇర్మియ, భీమరావు, ఎంపీటీసీ సభ్యురాలు మాతే పేతురు, మాజీ సర్పంచ్ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: మండలంలోని జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్లు ప్రభాకర్‌రావు, సుబ్బారావు, తిమోతి, దైవకృప, సూరిబాబు, వెంకటరమణ క్రీస్తు సందేశాన్ని వినిపించారు. జీఎం కొత్తూరు చర్చిలో జరిగిన వేడుకలో మాజీ మంత్రి బాలరాజు పాల్గొని కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

చింతపల్లి: మండలంలోని జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్ డేవిడ్ రాజ్, సర్పంచ్ దురియా పుష్పలత, సంఘ పెద్దలు హేమంత్, సురేష్, మల్లేష్, శంకర్, గోవిందు, పరంజ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సీలేరు: సీలేరులో యూసీఐఎం చర్చి, పెంతెకోస్తు చర్చిల్లో పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

కొయ్యూరు: మండలంలోని జరిగిన క్రిస్మస్ వేడుకల్లో సియోన్ కుమారి, నూకరాజు, డౌనూరు ఎంపీటీసీ అప్పారావు తదితరులు పాల్గొన్నారు. మల్లవరంలో హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు మల్లేష్ ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు, దుస్తులు పంపిణీ చేశారు.

రంపచోడవరం: మండలంలోని క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. లూథరన్ చర్చ్ పాస్టర్ ఎర్నయస్ట్ బాబు దైవ సందేశాన్ని వినిపించారు. పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేశారు.

మోతుగూడెం: మోతుగూడెం లివింగ్ స్టోన్ చర్చిలో పాస్టర్ సునీత ఆధ్వర్యంలో క్రీస్తు బోధనలను వివరించారు.

గంగవరం: మండలంలోని జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్ సంతోష్ , దైవ సన్నిధి మినిస్ట్రీస్ డైరెక్టర్ బి.సంతోష్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. క్యాలెండర్‌ను సంతోష్ ఆవిష్కరించారు. పాస్టర్స్ అసోసియేషన్ నాయకులు ఎం.బాబూరావు, ప్రసాద్‌బాబు, రాజారెడ్డి, పి.ఆనంద్, టి.ఆనంద్, దుర్గా ప్రసాద్, వెంకటరత్నం పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాస్టర్లు కిరణ్‌బాబు, ధర్మగుణరావు, దివాకర్, సంఘ పెద్దలు జయరాజు, రవి, రాజేష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: లేమన్స్ ఇవాంజికల్ ఫెలోషిప్ చర్చిలో జరిగిన వేడుకల్లో జార్జి కుటుంబరావు ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంఘ పెద్దలు నారాయణరావు, నహూం పాల్గొన్నారు.

ఎటపాక/రాజవొమ్మంగి: ఎటపాక, రాజవొమ్మంగి మండలాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

చింతూరు: మండలంలోని క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకల్లో భాగంగా జమాల్‌ఖాన్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఆయుర్వేద వైద్యుడు జమాల్‌ఖాన్ స్థానిక సీఎస్ఐ, ఏసు నిర్ణయ దేవాలయం, ఏలిమో చర్చిలకు వెళ్లి క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మానవత్వం చాటుకోవాలని, పేదలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ట్రస్ట్ సభ్యులు రియాజ్, శేఖర్, లిఖిత, భవానీ, హర్షియా పాల్గొన్నారు.



కట్టుపల్లి చర్చిలో పాస్టర్ ప్రేమ్‌కుమార్‌ను సత్కరిస్తున్న సంఘం పెద్దలు



కొత్తపల్లిలో పాస్టర్ సూరిబాబు దంపతులను సన్మానిస్తున్న సంఘం పెద్దలు



జి.ఎం.కొత్తూరులోని క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి బాలరాజు



రాజేంద్రపాలెం చర్చిలో చిన్నారుల నృత్యాలు



చింతపల్లిలో యువతుల నృత్యాలు



రాజవొమ్మంగిలోని ప్రేయర్ టవర్ చర్చ్‌లో యువతుల నృత్యాలు



ముంచంగిపుట్టు క్రైస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు



మల్లవరం చర్చిలో దుస్తులు పంపిణీ చేస్తున్న మల్లేశ్



సీలేరు యూసీఐఎం చర్చిలోక్రిస్మస్ వేడుకలు



మోతుగూడెంలో ప్రార్థన చేస్తున్న పాస్టర్లు



గంగవరంలో ప్రార్థన చేస్తున్న పాస్టర్



రంపచోడవరంలో పారిశుధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేస్తున్న పాస్టర్



చింతూరు సీఎస్ఐ చర్చిలో పాస్టర్‌కు కేక్ తినిపిస్తున్న జేకే ట్రస్ట్ చైర్మన్ జమాల్‌ఖాన్



కూనవరం సీఎస్ఐ చర్చిలో కేక్‌కట్ చేస్తున్న పాస్టర్లు, సంఘ పెద్దలు



వై.రామవరంలోని లేమన్స్ ఇవాంజెల్స్ ఫెలోషిప్ చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు



జీకె పాడు లూథరన్ చర్చిలో ప్రార్థనలో పాల్గొన్న క్రైస్తవులు

సమస్యల వలయంలో గురుకుల పాఠశాల

- కానరాని ప్రహరీ
- విద్యార్థులకు రక్షణ కరువు
- డార్మెటరీలో అరకొర సదుపాయాలు

కొయ్యూరు: గురుకుల పాఠశాలలకు చెందిన అవుట్ సోర్సింగ్ ఉపాధ్యాయులు గడచిన 40 రోజుల నుంచి సమస్యలపై ఆందోళన చేస్తున్నా ప్రభుత్వం నుంచి కనీస స్పందన లేదు. కూటమి ప్రభుత్వం మొండివైఖరి వల్ల తరగతులు నిర్వహించేందుకు ఇతర ప్రాంతాల నుంచి ఉపాధ్యాయులను వేసి మమా అనిపించుకుంటుంది తప్పా సమస్య పరిష్కరించడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సెక్యూరిటీని నియమించినా పాఠశాల చుట్టూ ప్రహరీ లేకపోవడంతో విద్యార్థులు ఎటువైపు నుంచైనా తప్పించుకుని పోయేందుకు అనేక మార్గాలున్నాయని పలువురు చెబుతున్నారు. పాఠశాలలో నాలుగున్నర దశాబ్దాల క్రితం నిర్మించిన డార్మెటరీలు, తరగతి గదులు శిథిలదశకు చేరుకున్నాయి. కొన్ని భవనాలకు మరమ్మతు చేయగా, పాడైన పాత భవనాలు ఆందోళనకరంగా ఉన్నాయని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధ్యాయుల క్వార్టర్ల కూడా శిథిలావస్థకు చేరుకున్నాయంటున్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం , ఉన్నతాధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని వారు కోరుతున్నారు.



అరకొర సౌకర్యాలతో డార్మెటరీ

గంజాయి, సారా కట్టడికి చర్యలు తీసుకోవాలి

గంగవరం: గంజాయి, సారా కట్టడికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ నిడమర్తి చినబాబు, మండల కన్వీనర్ ఈదుల సత్యకొండబాబు, సూరంపాలెం సర్పంచ్ బల్లెం శివదొర తదితరులు ఎస్ఐ వెంకటేష్‌ను కోరారు. ఇటీవల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ వెంకటేష్‌ను వారు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సత్కరించి, అభినందించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను ఎస్ఐ దృష్టికి తీసుకువెళ్లారు. దమ్ము ట్రాక్టర్లు తారురోడ్లపై విచ్చలవిడిగా తిరుగుతుండడంతో రహదారులు అధ్వానంగా మారుతున్నాయని, మట్టి బెడ్డను రోడ్లపై పేరుకుపోవడంతో కురుస్తున్న వర్షాలకు బురదగా మారడంతో వాహనచోదకులు జారిపడి గాయాల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో నాటుసారా అమ్మకాలు ఎక్కువగా ఉన్నాయని కట్టడి చేయాలని వారు ఎస్ఐ వెంకటేష్‌ను కోరారు. దీనిపై ఆయన సానుకూలంగా స్పందించినట్టు చినబాబు, శివ దొర, మండల కో కన్వీనర్ సత్య కొండబాబు తెలిపారు.



ఎస్ఐ వెంకటేష్‌ను సన్మానిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్నబాబు, సర్పంచ్ శివ తదితరులు

విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ

కూనవరం: మండల పరిధిలోని కోతులగుట్ట కేజీబీవీ పాఠశాలలో ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థినులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేజీబీవీ ప్రత్యేకాధికారి స్వరాజ్యం మాట్లాడుతూ పాఠశాలలో 270 విద్యార్థులకు సుమారు రూ.54 వేల విలువైన దుప్పట్లు అందజేసిన ఏఎస్‌డీఎస్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు ఉండవల్లి గాంధీబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ ప్రతినిధులు హరిబాబు, నాట్‌వాన్ సంఘం ఉపాధ్యక్షురాలు నాగమణి, క్లస్టర్ కో-ఆర్డినేటర్ రవి, పూజిత, టీచర్ విజయరాణి, ఏఎన్ఎం, సిబ్బంది దుర్గ తదితరులు పాల్గొన్నారు.



కోతులగుట్ట కేజీబీవీ పాఠశాలలో విద్యార్థులకు దుప్పట్లు అందజేస్తున్న దాతలు

విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ చేపట్టాలి

పాడేరు రూరల్: వసతి గృహం నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా కొయ్యూరు గురుకులం పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న వంతల మనోజ్ తేజ్ మృతి చెందినట్టు గిరిజన విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి బూడిద మాధవరావు ఆరోపించారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడుతూ మన్యంలోని పాఠశాలలకు చెందిన విద్యార్థులు వివిధ కారణాలతో మృతి చెందుతున్నా కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోకపోడడం దారుణమన్నారు. విద్యార్థుల మరణాలపై ఉన్నతాధికారులు కనీసం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. విద్యార్థి మనోజ్ తేజ్ మృతి చెందిన ఘటనపై ఉన్నతాధికారులతో విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

వరి పనలు తడిస్తే.. ఉప్పు ద్రావణంతో రక్ష

తుమ్మపాల: వర్షానికి వరి పనలు తడిస్తే పాడవకుండా రక్షించుకునేందుకు ఉప్పు ద్రావణాన్ని పిచికారీ చేయాలని మండల వ్యవసాయ అధికారి పి.రంగాచారి సూచించారు. లీటర్ నీటికి 50 గ్రాముల ఉప్పు కలిపి పిచికారీ చేస్తే ధాన్యం మొలకెత్తకుండా, రంగు మారకుండా ఉంటుందని చెప్పారు. వరి కోతలు చేసిన రైతులు పనులను కుప్పలుగా వేసుకోవాలన్నారు.

కోతలు కోయని రైతులు రెండు రోజుల తర్వాత చేను కోయాలని చెప్పారు. ఈ పనులపై ఉప్పు ద్రావణాన్ని జల్లితే ధాన్యం మొలకెత్తకుండా ఉంటాయన్నారు. 588 హెక్టార్లలో పంట కోయవలసి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాస్, గ్రామ వ్యవసాయ సహాయకులు పార్వతి సాయి, గణేష్, ఆత్మ రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

జోజిబాబు మృతికి సంతాపం

సీలేరు: గూడెంకొత్తవీధి మండలం సీలేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బహుళ ఆరోగ్య విస్తరణాధికారి (ఎంపీహెచ్ఐఓ) కె.జోజిబాబు మంగళవారం రాత్రి అనారోగ్యంతో మృతి చెందారు. సుమారు రెండు సంవత్సరాల నుంచి సీలేరు పీహెచ్‌సీలో ఎంపిహెచ్ఐవోగా ఆయన పనిచేస్తున్నారు. ఇటీవల ఆయన సెలవుపై స్వగ్రామం ఏశ్వేరం వెళ్లారు. మంగళవారం రాత్రి ఆయన అస్వస్థతకు గురికావడంతో ఆస్పత్రికి తీసుకొని వెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందినట్టు కుటుంబసభ్యులు తెలిపారు. జోజిబాబు మృతికి సీలేరు పీహెచ్‌సీ వైద్యాధికారులు మస్తాన్ వలీ, సౌమ్య, సిబ్బంది త్రినాథ్ తదితరులు సంతాపం తెలిపారు.



ఎంపీహెచ్ఐవో జోజిబాబు చిత్రపటం వద్ద సంతాపం తెలియజేస్తున్న సీలేరు పీహెచ్‌సీ సిబ్బంది

దారుణ దారులు.. తప్పని వెతలు

- గోతులతో సతమతం
- జన్‌మన్ ఇళ్ల నిర్మాణాలకు సామగ్రి తరలింపునకు అవస్థలు

ముంచంగిపుట్టు: పీఎం జన్‌మన్ ద్వారా ఇళ్లు మంజూరైన సరైన రహదారి లేక ఇళ్ల నిర్మాణ సామగ్రి తరలింపునకు తీవ్ర అవస్థలు పడుతున్నామని మండలంలో గల బరడ పంచాయతీ సగ్గులు, కొడొంజోలా, బిమిడి గ్రామాల పీవీటీజీ గిరిజనులు వాపోయారు. గృహ నిర్మాణ అధికారులు వచ్చి పీఎం జన్‌మన్ ద్వారా మంజూరైన గృహాలకు కొలతలు ఇవ్వడంతో నిర్మాణ సామగ్రి తరలింపుపై ఆయా గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నేత విక్రమ్, సగ్గుల గ్రామ గిరిజనులు సీసా రామో, సీసా రాంచందర్, సీసా తిరుపతి, శుక్ర, చిరంజీవిలు తదితరులు మాట్లాడుతూ గ్రామాల్లో కొంతమందికి ఇళ్లు మంజూరైనా, అధ్వాన రహదారుల వల్ల ఇంటి నిర్మాణ సామగ్రి తరలింపునకు ఇబ్బందులు పడుతున్నామన్నారు. గ్రామాలకు వచ్చే రహదారి మట్టి రోడ్డు కావడంతో ఇసుక, సిమెంట్, ఐరెన్ వంటి సామగ్రి తీసుకొచ్చే వాహనాలు రాని పరిస్థితి ఉందని చెబుతున్నారు. నూతన రహదారి మంజూరైనా పనులు మొదలు కాలేదన్నారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రహదారి పనులు ప్రారంభించే, పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఇంటి నిర్మాణ సామాగ్రి తరలింపునకు ఇబ్బందులు తొలగించాలని ఆయా గ్రామాల గిరిజనులు కోరుతున్నారు.

సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం



శిబిరం వద్ద నిరసన తెలుపుతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు

పాడేరు రూరల్: గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలల్లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని గిరిజన సంక్షేమ గురుకులం ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోతురాజు తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు నిర్వహిస్తున్న నిరసన దీక్ష బుధవారం నాటికి 40వ రోజుకు చేరిందన్నారు. రోజుల తరబడి నిరసనలు చేస్తున్నా కూటమి ప్రభుత్వ పాలకులు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించడంలో వైఫల్యం చెందిందన్నారు, తక్షణం ప్రభుత్వం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులతో చర్చలు జరిపించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కొండబాబు, శేఖర్, సురేష్, ఉదయ్, గౌరికుమారి, హేమలత, భూలక్ష్మి పాల్గొన్నారు.